## ధరణి వచ్చాకే భూములకు భద్రత ఏర్పడింది



రఘునాథపల్లి : అధికారం కోసం కాంగ్రెస్సోళ్లు తెలివి లేకుండా మాట్లాడుతుండ్రు. పదే పదే ధరణిని రద్దు చేసి, భూ మాత పోర్టల్ పెడతామనడం.. దళారులను ప్రోత్సహించడమే.. ధరణి వచ్చాకే భూములకు భద్రత ఏర్పడింది. ధరణి లేకుంటే డబ్బులు చెల్లిస్తే అధికారులు రైతులకు తెలియకుండా రెవెన్యూ రికార్డుల్లో భూ బదలాయింపుల య్యే అవకాశం ఉంది. ఇలా చేస్తే రైతుల మధ్య నిత్యం ఘర్షణ ఏర్పడే అవకాశం ఉంది. మళ్లీ పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని సీఎల్పీ నాయకుడు బట్టి విక్రమార్క చెబుతున్నడు. ఆయన తెలివి ఉండి మాట్లాడుతున్నాడో లేక మళ్లీ రెవెన్యూ వ్యవస్థలో దళారుల రాజ్యం తేవడానికి ప్రయత్నిస్తున్నాడో? అర్థం కావడం లేదు.. భూ స్వామి తన పొలం సాగు చేయడానికి చేత గాక ఇతరులకు పొలాన్ని కౌలుకు రెవెన్యూ రికార్డుల్లో పొందు పర్చుతామంటున్నరు. అదెట్లా కుదురుతది.. ప్రస్తుతం భూ స్వామి తన పొ లాన్ని తన ఆధీనంలో ఉంచుకుంటూ హాయిగా జీవిస్తుండ్రు.

**- ముసిపట్ల అశోక్, రైతు గోవర్ధనగిరి**

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ రైతులు వలస బాట పట్టాల్సిందే..



స్టేషన్ ఘన్‌పూర్: గత ప్రభుత్వాల హయాంలో సాగునీరు లేక సమయానికి కరెంట్ రాక, వేసిన పంటలు ఎండిపోయేవి. తెచ్చిన అప్పులు పెరిగి.. వ్యవసాయం చేయలేక కుటుంబ పోషణ కోసం చాలా మంది రైతులు వలస వేళ్లేది. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రాష్ట్ర బాగుండాలంటే ముందుగా రైతులు బాగుండాలని, 24 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇస్తున్నడు. సాగునీటి సమస్యన పరిష్కరించిండు. రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేసుకుంటూ, వలస వెళ్లిన రైతులు వ్యవసాయం చేసుకుంటూ అప్పులు తీరుస్తూ, ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటుండ్రు. కానీ, కాంగ్రెస్సోళ్లు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అంటూ మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి రైతుల బాధలు ఏం తెలుసు.. భార్య, పిల్లలను వదిలి చీకట్లో బావుల వద్ద పండుకుని వ్యవసాయం చేస్తే అప్పుడు తెలుస్తది. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ వలస బాట పట్టాల్సి వస్తది.

**- ఏదునూరి రమేశ్, రైతు, స్టేషన్ ఘన్‌పూర్**





కడియం శ్రీహరిని గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 20 : బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ఆదేశాల మేరకు ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షుడు పొన్నం నాగరాజు ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని 112 బూత్ పరిధిలో ప్రచారం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసే కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపిస్తేనే ఈ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని స్టేషన్ ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రె స్ నాయకుల మాయ మాటలకు మోసపోయి ఓటు వేస్తే అభివృద్ధి పదేళ్ల వెనక్కి పోతుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తామని, వారు మనల్ని మోసం చేసే ప్రయ త్నం చేస్తున్నారని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొన్నం రాజయ్య, మాజీ ఎంపీటీసీ గోనేల ఉపేందర్, నీల పరశురాములు, కే కుమార్, వార్డు సభ్యుడు కే వేణు, ఎం అంజి, ఎం యాదగిరి, శ్రవణ్, ప్రశాంత్, నరేశ్, బాబురావు, బాలరాజు, ప్రశాంత్, గట్టయ్య, సాయిరాజ్, శ్రీకాంత్, సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు జడ్పీ చైర్మన్ పరామర్శ

చిల్పూరు, నవంబర్ 21: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ అన్వర్ తల్లి మహమ్మద్ బీ (72) అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే తీగల తండా గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు మూడిక రవి గుండెపోటుతో మృతి చెందగా, ఆయన మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. రాజవరం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా, తీగలతండా సర్పంచ్ లక్ష్మీఠాకూర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సాంబరాజు, దేవస్థాన డైరెక్టర్ మల్లయ్య, మండల బీసీ సెల్ నాయకుడు రంగు రవి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, నాయకులు మహేందర్, రమేశ్, అసద్, అశోక్, యాకూబ్, కోమురయ్య, భూక్యా చందర్, రవిరెడ్డి పాల్గొన్నారు.

## తీగారంలో గొంతు కోసి వృద్ధురాలి హత్య

**జఫర్‌గఢ్ మండలంలో ఘటన**

జఫర్‌గఢ్, నవంబర్ 21: మండలంలోని తీగారంలో మంగళవారం ఓ వృద్ధురాలిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేశారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముస్కు రాంనర్సమ్మ (67) ఒంటరిగా నివసిస్తున్నది. ఆమె భర్త యాదయ్య మూడేండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు కూతుళ్లు ఉండగా, పెండ్లిళ్లు కావడంతో వారు వరంగల్ జిల్లా ఖానాపురంలో ఉంటున్నారు. రాంనర్సమ్మ ఇటీవల మానసిక స్థితి బాగా లేక కూలీ పనులకు వెళ్లకుండా గ్రామంలో తిరుగుతూ ఉండేది. కూతుళ్లు దీపావళి పండుగకు వచ్చి తల్లి రాంనర్సమ్మకు అవసరమైన వస్తువులను కొనిచ్చి తల్లి బాగోగులు చూసి వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం గ్రామానికి చెందిన తౌటి వరలక్ష్మి రాంనర్సమ్మ ఇంటికి వెళ్లి చూడగా, గొంతు కోసి రక్తపు మడుగులో పడి ఉంది. ఈ విషయాన్ని కూతుళ్లు సునీత, కలమ్మలకు తెలుపడంతో వారు వచ్చి పోలీసులుకు సమాచారం ఇచ్చారు. మృతురాలి కుమార్తె సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి పట్టని కాంగ్రెస్

- వారిని ఓటు బ్యాంకుగా వాడుకుని మొసలి కన్నీరు
- సీఎం కేసీఆర్ పాలనలోనే సంక్షేమ పథకాలు అమలు
- బీఆర్ఎస్‌ను గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 21 : కాంగ్రెస్‌కు ప్రజాస్వామ్య విలువలపై, ప్రజలపై నమ్మకం లేదని, ఎస్సీ, ఎస్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుందని, అభివృద్ధిపై పట్టించుకోలేదని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం మండలంలోని శివారెడ్డిపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభకు తమ అంచనాలకు మించి హాజరై విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదవారిపై, వారి అభివృద్ధిపై, పేదరిక నిర్మూలనకు పాటుపడితే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదని, ఈ పరిస్థితికి కాంగ్రెస్ బాధ్యత వహించాలన్నారు. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చాక ఎక్కువగా అధికారంలో ఉంది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రాజకీయ వ్యవస్థను చిన్నాబిన్నం చేసిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్తను తూట్లు పొడిచేలా, భారతదేశ ప్రజాస్వామ్యానికి ముప్పు తెచ్చేలా పాలించిందన్నారు. ప్రజలందరూ ప్రశ్నించే సమయంలోనే కాంగ్రెస్ ఎమర్జెన్సీని ప్రకటించిందని తెలిపారు.

**ప్రజల స్పందన లేని కాంగ్రెస్ ప్రచారం..**

కాంగ్రెస్ చేపట్టే ఎన్నికల ప్రచారానికి ప్రజల స్పందన కనబడడంలేదని, వారి ప్రచారం సోషల్ మీడియాకు పరిమితమైందన్నారు. తప్పుడు ప్రచారాలతో, అసత్య ప్రచారాలతో తెలంగాణ ప్రజలను మాయ చేసి, భ్రమలో పెట్టి ఓట్లు దండుకుని అధికారంలోకి రావడం వారికి అలవాటన్నారు. అధికారంలోకి వస్తే దోచుకోవడం, దాచుకోవడం, స్కాంలు చేయడం, కోర్టుల చుట్టూ తిరగడం వారి పని అని అందుకే కాంగ్రెస్‌ను స్కాంగ్రెస్ అందరూ అంటుంటారన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు, కొట్లాటలు ఎక్కువని, తప్పుదారి అధికారంలోకి వస్తే పదవుల కోసం కొట్టుకోవడాలే తప్ప ప్రజల సమస్యలపై వారికి ఆలోచన ఉండదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఏమోగాని సంవత్సరానికి సీఎం మారుతుంటారని ఆయన ఎద్దేవ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వాధీనంలో ఉంటుందని తెలియని తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు పోతాయని అనడం ఆయన అవగాహన లేకుండా మాట్లాడడమేనన్నారు. ఆయన ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియదు, బ్లాక్ మేల్ రాజకీయాలు చేస్తుంటాడు. ఆయన సొంత చానల్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సరైన అభ్యర్థి ఎవరని నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేలో 78వేల మంది పాల్గొంటే 90 శాతం మంది కడియం శ్రీహరి అని చెప్పారని కడియం శ్రీహరి గుర్తుజేశారు. ఆస్తులు ఉంటే స్థానికులు కారని, ప్రజల మధ్యన ఉండి వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవాలన్నారు. ఆర్థికంగా ఎదిగిన ఇందిర ఐదేళ్లుగా ఎంతమందిని ఆదుకుంది, ఎంతమందిని చదివిస్తుంది తెలుపాలని డిమాండ్ చేశారు.

**లింగంపల్లి రిజర్వాయర్ రాదని సీఎం చెప్పారు ..**

చిల్పూర్ మండలం లింగంపల్లి రిజర్వాయర్ అవసరం లేదని, ఇందుకు సాగునీటి సమస్య పరిష్కారానికి దేవాదుల ఎత్తిపోతలకు అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. లింగంపల్లి, మల్కాపూర్ ప్రజలు ప్రాజెక్ట్‌ను కోరుకోవడం లేదని, సీఎం దృష్టికి తీసుకెళ్లగా, కేసీఆర్ సోమవారం నిర్వహించిన సభలో అందుకు అంగీకరించారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మండలాధ్యక్షుడు మాచర్ల గణేశ్, రాష్ట్ర నాయకుడు చేపూరి వినోద్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల గట్టయ్య, సర్పంచ్‌లు తాటికొండ సురేశ్ కుమార్, పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, నగరబోయిన మణెమ్మా యాదగిరి, ఎంపీటీసీలు లతాశంకర్, గుర్రం రాజు, గన్ను నర్సింహులు, సమ్మయ్య, కనకం స్వరూప గణేశ్, బీఆర్ఎస్ మండల మాజీ అక్కనపల్లి బాలరాజు, గట్టు రమేశ్, జనగాం యాదగిరి, మాజీ ఎంపీటీసీలు గుర్రం ఫాతికుమార్, ఉపేందర్, కుమార్, రవి, వెంకటేశ్ నాయక్, రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య శ్రేణులు, బీఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

**ఎంపీటీసీ భిక్షపతి**



లింగాలఘనపురంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ భిక్షపతి

లింగాలఘనపురం, నవంబర్ 21 : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలు మోసపూరితమైనవని, ప్రజలు నిలదీస్తుంటే ప్రచారంలో ఇజ్జత్ పోయేదని కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన లింగాలఘనపురం ఎంపీటీసీ కేమిడి భిక్షపతి ఉన్నారు. లింగాలఘనపురంలోని బీఆర్ఎస్ శ్రేణులు కండువా కప్పి లింగాలఘనపురంలో సాదరంగా ఆహ్వానించి ఆత్మీయ సమేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ ఎవుసానికి 3 గంటల కరెంటు చాలని కాంగ్రెస్ అంటుంటే రైతులు నిలదీస్తుంటే పరువు పోయేదన్నారు. ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరకు గ్రామాలు, ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. ఆమె ఒంటెద్దు పోకడలకు విసిగి పార్టీని వదిలివేశానన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షమ పథకాలు చూసి బీఆర్ఎస్‌లో చేరానన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, మాజీ అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, వింటో అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు రాజు, యాదగిరి, చంద్రయ్య, వెంకటేశ్, ఎండీ జానీమియా, రవి, శ్రీనివాస్, ఆబిద్ పాల్గొన్నారు.

## కడియంను కలిసిన నాయీబ్రాహ్మణులు

లింగాలఘనపురం, నవంబర్ 21 : మండలంలోని నాయీ బ్రాహ్మణులు స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిశారు. సంపూర్ణ మద్దతును కడియంకు తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కులవృత్తులను, నాయీబ్రాహ్మణులను గుర్తించింది సీఎం కేసీఆరేనన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కాగానే మరిన్ని పథకాలు నాయీ బ్రాహ్మణులకు అందుతాయన్నారు. నాయీ బ్రాహ్మణులను ప్రత్యేకంగా చూసుకుంటానని ఈ సందర్భంగా కడియం నాయీ బ్రాహ్మణులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల వెంకటేశ్, కేలపు లక్ష్మీనారాయణ, యాకన్న, భిక్షపతి, సత్యనారాయణ, వేణు, సతీశ్, హరినాథ్, క్రాంతి పాల్గొన్నారు.